

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

# ప్రతి అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలి

## నగర మేయర్ స్రవంతి జయవర్ధన్




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పురమందిరంలో ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమం లో భాగం గా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన యువ ఉత్సవ్ 2024-25 కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాల ద్వారా యువత లో నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు చేస్తున్నారు అన్నారు, నెహ్రూ యువకేంద్రం వారు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కాకుండా యువతని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహాలు అందేలా కార్యక్రమాలు నిర్వహిస్తారు, కాబట్టి నేటి యువత ప్రతి అవకాశాన్ని యువత అందిపుచ్చుకోని ముందడుగు వేయాలి అని అన్నారు.

# కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : రూరల్ ఎమ్మెల్యే , కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 22వ డివిజన్, బి.వి. నగర్ లో 1 కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ ,టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు బుధవారం శంకుస్థాపన చేసినారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి నెలాఖరు కల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రధాన రహదారులు గుంతలు లేని రోడ్లుగా ఉండేందుకు పనిచేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న కమిషనర్ సూర్యతేజకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న చోట రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కలసి మోళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంటే సాయి బాబా, స్థానిక కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు యోగానందం, కోటి రెడ్డి,యానాదిరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బరాజు, ప్రభాకర్ రెడ్డి,నరసింహులు, సురేంద్ర,శ్రీనివాసలురెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజేంద్ర, సాంబశివరావు, వెంకటేశ్వర్లు రెడ్డి, మురళి, బాబ్జి, వెంకటేశ్వర్లు, పరంధామయ్య, మునిలక్ష్మి, శ్రీదేవి, కోమల, స్వప్న,బీజేపీ నాయకులు యరబోలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధాని కృష్ణపట్నం పోర్టుకు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు




**ముత్తుకూరు, జనవరి 8, ప్రభాతవార్త** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కు ప్లాటినం కేటగిరీ కింద సేవా రంగంలో జాతీయ స్థాయి 18వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ని అందుకుంది. పరిశ్రమలు, వాణిజ్యం, పరిశ్రమలు మరియు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మహిళా,శిశు అభివృద్ధి మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్. శశి పంజా, పర్యావరణ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి రోష్ని సేన్‌కి అవార్డు, మెమెంటో మరియు ధృవీకరణ పత్రాన్ని బుధవారం అందజేశారు. కోల్‌కత్తాలోని తాజ్ బెంగాల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు హెడ్ డ్రై కార్గో ఆపరేషన్స్ మిస్టర్ విజయ్ రాథోడ్ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరత, పర్యావరణ ఆవిష్కరణ మరియు బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల ఎకెపిఎల్ యొక్క నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. ఎకెపిఎల్ పర్యావరణ నిర్వహణలో బెంచ్‌మార్క్‌లను నెలకొల్పడం ద్వారా అత్యుత్తమ పర్యావరణ పనితీరును ప్రదర్శిస్తోందని ఆయన అన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే



**విడవలూరు, జనవరి 8, ప్రభాతవార్త:** మండల సమస్యలపై అధికారులు అందుబాటులో ఉండి పరిష్కారం చేయాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆమెకి మండలం నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తెలియజేసి ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బెజవాడ వంశి కృష్ణారెడ్డి, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, మండల నీటి శాఖ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి , ఐ టి డి పి నాయకులు సత్య వోలు సత్యం రెడ్డి, ఎంపీడీవో నగేష్ కుమారి, తాసిల్దార్ చంద్రశేఖర్, ఏపీఎం వెంకమ్మ, సూపర్వైజర్‌లు రమణి, సుమిత్ర, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దామరమడుగులో తల్లిదండ్రులపై దాడి చేసిన తనయుడు

**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త**



బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామం ఆర్ ఆర్ నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. నిద్రిస్తున్న తల్లి దండ్రులను కుమారుడు కర్రతో దాడి చేశాడు. నిద్రిస్తున్న తండ్రి అంతటి శ్రీనివాసులు, తల్లి సుబ్బమ్మ నుకు మారుడు అంతటి ఏడుకొండలు కర్రతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు శ్రీనివాసులు ను, సుబ్బమ్మ ను 108 లో వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రగాయాం కావడంతో చికిత్స పొందుతు తండ్రి అంతటి శ్రీనివాసులు (50) మృతి చెందాడు.తల్లి అంతటి సుబ్బమ్మ పరిస్థితి విషమంగా ఉంది. గత ఏడు సంవత్సరాల నుండి ఏడుకొండలు మతిస్థిమితం సరిగా ఉండదని మేనత్త శకుంతల తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాదాసు



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త - కలెక్టరేట్** మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం బుధవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జిల్లాను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శ్యాలువాతో ఘనంగా సత్కరించారు. నేటి నుండి కలువాయి మండలం కుల్లూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలలో మాదాసు దంపతులు పాల్గొన్ననున్నారు

# విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం

## కలెక్టర్ ఓ.ఆనంద్






**వింజమూరు, జనవరి8, ప్రభాతవార్త:** విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరులో ఉదయగిరినియోజకవర్గం లోని విభిన్న ప్రతిభావంతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళు పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈకార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి ఆత్మస్థైర్యం ముఖ్యమన్నారు. అప్పుడే వారు సామాజికంగా, ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి అవసరాలు కలిగిన వారికి ట్రైసైకిల్స్ అందించడం సంతోషకరమన్నారు. ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ళతో 20నుండి25కిలోమీటర్లు వెళ్ళకలిగే సౌలభ్యం ఉన్నందున వారి జీవనోపాధికి ఉపకరిస్తాయన్నారు. విపిఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారమందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఆర్‌సి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని వాటిని స్మరిస్తూ సేవలందిసు_్తన్న విపిఆర్ ఫౌండేషన్ గొప్పదన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమావధిగా 10సంవత్సరాల క్రితం విపిఆర్ ఫౌండేషన్‌ను స్థాపించామని అప్పటి నుండి సమాజంలోని పేద వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటి వసతులను అందిస్తున్నా మన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 150కి పైగా ఆర్‌ఒ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువమంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని అందుకే మొదటిగా ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడినుండే ప్రారంభించామన్నారు. 140మందికి ట్రైసైకిళ్ళు అందిస్తున్నా మన్నారు. జిల్లాలో మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోని విభిన్న ప్రతివంతులకు ట్రైసైకిళ్ళను అందిస్తామన్నారు. కేవలం ట్రైసైకిళ్ళను అందజేయడమే గాక వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసేందుకు సైతం ప్రత్యేక వ్యవస్థను నియమిస్తున్నా మన్నారు. ఇటువంటి సేవలే జీవితంలో గుర్తుండిపోతాయని సేవా రాజకీయాలంటే తనకు మక్కువన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలను అందిస్తున్నానన్నారు. తాను అడిగిన వెంటనే నియోజకవర్గంలో 35ఆర్‌ఒ ప్లాంట్ల ఏర్పాటుకు కృషి చేసిన విపిఆర్ ఫౌండేషన్ చైరెర్మన్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని 8మండలాల పేద ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సమాజంలో కొంతమందికి వేల కోట్ల ఆస్తులున్నా కొంతమందికి మాత్రమే సేవ చేసే గుణం ఉంటుందన్నారు. అటువంటి మంచి మనసుగల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ఉండడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మంచి నాయకులను ఎన్నుకుంటే మంచి పాలనను అందిస్తారని అందుకు నిదర్శనమం ఎంపినే అన్నారు. 140మంది లబ్ధిదారులకు ట్రైసైకిళ్ళతోపాటు అప్పటికప్పుడు ఎవరైనా వస్తే అందించేందుకు సిద్ధం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి వేమిరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఐఆర్‌సీఎస్ నిబంధనల ప్రకారం పని చెయ్యాలి



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త - కలెక్టరేట్** రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐఆర్‌సిఎస్ నిబంధనల ప్రకారం పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు తటస్థంగా,నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా కాకుండా కొంత మంది రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు స్టేట్ కమిటీ నుండి లేఖలు వచ్చాయన్నారు. కనుక నిబంధనలు ఉల్లంఘించవద్దని కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్నంత వరకు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పారు. ఇప్పటికే కొంతమంది సభ్యులపై ఆధారాలతో ఫిర్యాదులు అందాయన్నారు. వారందరూ మేనేజింగ్ కమిటీ నుండి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచించారు. మిగిలిన సభ్యులు కూడా ఎలాంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వద్దన్నారు. పార్టీలో ఉంటే సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా నడపలేరన్నారు. మిగిలిన సభ్యులు ఒకరిని చైర్మన్‌గా ఎంపిక చేసి కోవచ్చాన్నారు. కోరం లేకపోతే రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. మా వద్ద ఆధారాల మేరకు ఫిర్యాదులున్న వారికి నోటీసులు జారీ చేస్తామని, వారు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకపోతే 24 గంటల్లోగా వివరణ ఇస్తే పరిశీలన చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కలవడంలో ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎలాంటి కుల, మత, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో జె ఉదయభాస్కర్‌రావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాయకులు, కార్యకర్తల కష్టమే ఈ స్థాయికి చేర్చింది : ఎంపి వేమిరెడ్డి



**వింజమూరు, జనవరి 8,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలోని తెలుగుదేశం, బిజెపి , జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తల కష్టమే 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులో జరిగిని ఉదయగిరి నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తోపాటు తాను కట్టుబడి ఉంటానని, ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ఉదయగిరి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు వారి భుజాలపై తమను మోసి విజయతీరాలకు చేర్చారని గుర్తు చేశారు. నియోజకవర్గ ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి , 8మండలాల నాయకులు, కార్యకర్తలతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. జై విపిఆర్, జై కాకర్ల నినాదాలతో దద్దరిల్లింది. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న వేమిరెడ్డికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. స్టేజ్‌పై ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ తాను ఎంపిగా , కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా ఉన్నామంటే దానికి కారణం నాయకులు, కార్యకర్తలే నని వారి శ్రమ వృథా కాలేదన్నారు. ఎంపిగా టిక్కెట్టు ఇచ్చి ప్రోత్సహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు అవకాశం ఇవ్వడం వలనే ఇది సాధ్యమైందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రచారానికి వారం రోజులుమాత్రమే వచ్చానని కానీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 45రోజులు రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడ్డారన్నారు. తన గెలుపుకోసం నాయకులు వీధుల్లో తిరిగారని, గడగడప తొక్కారన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ గెలుపును భుజాన వేసుకొని కలసికట్టుపనిచేశారని కొనియాడారన్నారు. ఎంపి సెగ్మెంట్‌లో తనకు 7లక్షల 66వేల మంది ప్రజలు ఓట్లు వేస్తే ఉదయగిరి నియోజకవర్గం నుంచే 98వేల ఓట్లు వచ్చాయన్నారు. ఎంపి అనే పదవికి సరైన గుర్తింపు , గౌరవం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. జిల్లా చరిత్రలోనే ఎప్పుడూ లేనివిధంగా 96వేల కోట్ల రూపాయలతో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రిఫైనరీ పై సిఎం చంద్రబాబు తనను ఎంతో ప్రోత్సహించారని అందుకు చాలా గర్వంగా ఉందన్నారు. బిపిసిఎల్ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల పరంగా చాలా అభివృద్ధి జరుగుతుందన్నారు. తాను పోటీ చేసింది ఎంపి అన్న రెండు అక్షరాల కోసం కాదని, నెల్లూరుజిల్లా అభివృద్ధికోసమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయడమే తన ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే గా కాకర్ల సురేష్, ఎంపిగా తాను ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమేనన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులకు ప్రభుత్వ హౌసింగ్ పథకాలపై అవగాహన కల్పించండి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త : ఎమ్మెల్యే** వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో ఆమె కోవూరు నియోజకవర్గ హౌసింగ్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల కేటాయింపు ప్రహసనంగా మారిందన్నారు. గత ఐదేళ్లల్లో ఇళ్ల కేటాయింపులలో జరిగిన జరిగిన పొరపాట్లు సరిదిద్ది అర్హులను ఎంపిక చేయాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా జరిగే లబ్ధిని గిరిజనులకు వివరించాలని హౌసింగ్ అధికారులను కోరారు. ప్రభుత్వ పరంగా జరిగే శాశ్వత గృహ నిర్మాణ పథకాలలో అవినీతికి తావు లేని విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హౌసింగ్ అధికారులను ఆదేశించారు.

# కుష్టు రహిత జిల్లాగా ఇంటింటా సర్వే చేయాలి




**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త - కలెక్టరేట్** నెల్లూరు జిల్లాను కుష్టు రహిత జిల్లాగా చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను అదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్లో ఎల్‌సిడిసి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కుష్టువ్యాధి నివారణ కార్యక్రమం పోస్టర్, పాంప్లేట్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజులపాటు ఇంటింటా సర్వేచేయాలని, ప్రజలలో శాస్త్రీయమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సర్వే చేపట్టే ముందే టీములకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని, వ్యాధిగ్రస్తులతో పనిచేసే స్వచ్ఛంద సంస్థలను సహాయం తీసుకుని వారిని భాగస్వాములు చేయాలని సూచించారు. ఎస్టీ కాలనీలో పూర్తి స్థాయిలో సర్వే చేయాలన్నారు. సర్వే చేసేటప్పుడు ప్రతి వ్యక్తిని పరిశీలించాలని అన్నారు. సాధారణ స్థితి కంటే ఎక్కువ కేసులు నమోదవుతున్న చోట ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వే గురించి గ్రామ పంచాయితీ సిబ్బంది, ఎ ఎన్ ఎం, ఆశా వర్కర్లు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి. సుజాత అడిషనల్ డిఎంహెచ్ఓ ఖాదర్ వలీ, జడ్ పీ సీ ఈ ఓ విద్యారమ, మెప్మా పిడి రాధమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుశీల, ఆశా కోఆర్డినేటర్ మంజులమ్మ, డిప్యూటీ డిఈఓ లక్ష్మి ప్రసన్న, డెమో అధికారి కనకరత్నం పాల్గొన్నారు.

## చాగంటి వెంకయ్య ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చలం చర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు సోదరుడు వెంకయ్య ఉత్తరక్రియల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్ట్ లేక ఇబ్బందులు

**బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త:** బిట్రగుంట రైల్వే హాస్పిటల్ లో గత 5 నెలల నుంచి ఫార్మాసిస్ట్ లేకుండా ఇబ్బందులు పడుతున్నట్లు రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ కార్యదర్శి మద్దిబోయిన శేఖర్ తెలిపారు. దీంతో మందులు లేకుండా రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు, రైల్వే ఎంప్లాయిస్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.. రైల్వేలో విధి నిర్వహణలో ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ఎం. ఆర్. వి లో దీని అవసరం ఎంతైనా ఉందన్నారు. దీని గురించి మా మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ, డివిజనల్ రైల్వే మేనేజర్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకొని వెళ్లానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కిశోర వికాసం పై శిక్షణ కార్యక్రమం



**బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం వెలుగు కార్యాలయంలో బుధవారం కిశోర వికాసం పై అంగన్వాడి వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు కు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. సంపూర్ణ ఆహారం నాణ్యమైన విద్య లైంగిక వేధింపులు మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ శారద, తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంఈఓ లు నరసింహారావు, జయమ్మ,గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి,అంగన్వాడి సూపర్వైజర్లు సుభాషిని,కోటేశ్వరి, సుప్రజ,పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** బాలికలు ప్రాథమిక దశ నుంచి కరాటేపై ప్రత్యేక దృష్టి సారిస్తే అది వారికి ఆత్మ రక్షణగా ఉప యోగ పడుతుందని ఇనమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధారాణి తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు సమావేశ మందిరంలో కిశోర వికాసం కార్యక్రమం సందర్భంగా కరాటే గోల్డ్ మెడలిస్ట్ ముతహర్ ఆధ్వర్యంలో బాలికలకు కరాటేపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కరాటే పలు సందర్భాల్లో బాలికలకు ఎంతో ప్రయోజకారిగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ఆటపై బాలికలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ ఇటువంటి క్రీడల వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్పై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో -2 వై. చెంచలక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మ, కరీమున్నిసా, సూపర్వైజర్లు ప్రసన్నలక్ష్మి, ప్రమీల, శకుంతల, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం :** చంద్రశేఖర్‌రెడ్డి మతిభ్రమించి నారాయణని విమర్శిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మధు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ అలాగే రెడ్ క్రాస్ చైర్మన్, అయిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారో, లేకపోతే జగన్‌మోహన్‌రెడ్డి పిలిచి ఏదైనా వార్నింగ్ ఇచ్చారు ఏమో తెలియదు కాని ఆ ప్రెస్టేషన్‌లో వచ్చి నారాయణపై నిందలు వేసే దానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. చంద్రశేఖర్‌రెడ్డి నువ్వు కరోనా సమయంలో ప్లాస్మాని లక్షల కోట్లకి చెన్నై, బెంగుళూరులలో అమ్ముకొని డబ్బులు సొమ్ము చేసుకుంటే ఆ రోజు ఇదే మీడియా నిన్ను ప్రశ్నిస్తే ఎప్పుడు కూడా దానికి స్పందించలేదని, రాజీనామా చేస్తానని చెప్పలేదని ప్రశ్నించాడు. అసలు నిన్ను రాజీనామా చేయమని ఎవరు చెప్పారు. నీకు మీటింగ్‌కి అటెండ్ ఇవ్వమని డీఆర్ఓ ఉత్తరం పంపారని, మీ ప్యానెల్‌లో ఉన్న 11 మంది సభ్యులు నీకు వ్యతిరేకంగా ఉన్నారని భయం నీలో ఉందన్నారు. ఆ మీటింగ్‌కి అటెండ్ అయితే నిన్ను ఎక్కడ రెడ్ క్రాస్ కి చైర్మన్‌గా తొలగిస్తారనే భయపడి ప్రజలలో సానుభూతి పొందడానికి విలేకర్ల సమావేశం నిర్వహించి నారాయణ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. నువ్వు నారాయణని ఎంత ఇబ్బంది పెట్టాలని చూసినా ప్రజలలో ఆయనకున్న ఆదరణ మాత్రం తగ్గలేదన్నారు. నెల్లూరులో ఒక మంచి క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించాలని తలచి రెడ్ క్రాస్ నుంచి ఎంఓయు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగిందని, మీ వైసీపీ ప్రభుత్వంలో ఒక తప్పుడు పేపర్ లీకేజీ కేసు నారాయణ మీద పెట్టి ఆయనను అరెస్టు చేయాలని మీ జగన్ అన్న ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నించిందని తెలిపారు. మీరు నారాయణ మీద నిందలు వేసే ముందు ఆలోచించుకోవాలని మధు హితవు పలికారు. నువ్వు విద్యాసంస్థలు నడుపుతున్నావంటే అది కేవలం స్వర్గీయ ఆనం వివేకానందరెడ్డి, మా దైవం మంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి 2014-19 వరకు మంత్రివర్యులుగా ఉన్న నారాయణ పుణ్యమే అని తెలియజేస్తున్నాన్నాడు. నారాయణ అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని నువ్వు తెలుసుకోవాలి, ఆయన ఆదేశాలతోనే ఇప్పుడు రోడ్ల మరమ్మత్తులు, భూగర్భ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. ఇంటింటికి తాగునీరు అందేలా చేస్తున్నారు సంఘం బ్యారేజీని ఇప్పటికే మూడు సార్లు సందర్శించారు. నువ్వు ఎమ్మెల్సీగా ఉండి ఏనాడైనా ఒక్క రోజైనా సందర్శన చేశావా, ఏదో జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర మంచి పేరు పొందాలని ఆయన చుట్టూ తిరుగుతూ ఆయనకు శాలువాలు కప్పుతూ నారాయణని ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామంటే అది మంచి పద్ధతి కాదని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసినట్టు మీరు ఎటువంటి తప్పులు చేయకూడదని, ప్రజలను , వైసీపీ వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయవద్దని మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు మాకు సూచనలు ఇచ్చారు. కాబట్టి మేము ఇప్పటి వరకు సైలెంట్‌గా ఉన్నాం, మీరు ఇలా మీ నోటికి వచ్చినట్లు ఏది పడితే అది మా నాయకుడిని అంటే ఇక మేము సహించేది లేదని హెచ్చరించారు.

## సెలవు పై వెళ్లిన సంతపేట సిఐ

**నెల్లూరు క్రైమ్, జనవరి 8, ప్రభాతవార్త:** సంతపేట ఇన్స్పెక్టర్ మద్ది శ్రీనివాసరావు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. అయితే ఆయన దీర్ఘకాలిక సెలవు పెట్టడం వెనుక స్టేషన్ పరిధిలోని ఏసీ బొమ్మ ప్రాంతంలో ఒక సివిల్ పంచాయతీలో తలదూర్చడమే కారణంగా తెలుస్తోంది. ఈ సంఘటనపై జిల్లాకు చెందిన మంత్రి ఒకరు ఆగ్రహం వ్యక్తం చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన సెలవు పై వెళ్లినట్లు జిల్లా పోలీసు వర్గాల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## నేతాజి జూనియర్ కాలేజిలో యువజనోత్సవాలు



**సంగం జనవరి 8 ప్రభాతవార్త :** సంగంలోని నేతాజి జూనియర్ కళాశాలలో జాతీయ యువజనోత్స వాలలో భాగంగా స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సం ఘం నాయకులు నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా కాకు మురళీరెడ్డి వ్యవహారించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వామి వివేకానంద జీవిత చరిత్ర గురించి నేటి తరం విద్యార్ధులకు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నేతాజి కాలేజి నిర్వాహకులు,అపస్ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**కోవూరు జనవరి 8 ప్రభాతవార్త :** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరుతు కోవూరు మండలంలోని ఐసిడిఎస్ ప్రాజక్టు కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వై .సుజాత మాట్లాడుతు అంగన్‌వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పెన్షన్ 10 వేలు ఇవ్వాలని మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, అనిత, రాజ్యలక్ష్మీ, కృష్ణ వేణి దుర్గా తదితరులు పాల్గోన్నారు.

## మీ పంటకు భీమా రైతన్నకు ధీమా ; ఏఓ సురేష్‌బాబు



**కలిగిరి, జనవరి 8, ప్రభాతవార్త;** పంటలకు భీమా చేయించుకుంటే రైతనలు ధీమాగా ఉండవచ్చని కలిగిరి మండల వ్యవసా యాధికారి సురేష్‌బాబుఒ ప్రకటనలో తెలిపారు. వరి వేసిన రైతన్నలు కొంత దిగాలుగా ఉన్నారన్నారు. ఈసంవత్సరం అధిక వర్షాల వల్ల పంట పక్వానికి రాకముందే వరిలో ఎన్నురావడం జరిగిందన్నారు. దీనికి కారణం వాతావరణంలోని మార్పులే కారణ మన్నారు. దీనితో పంట దిగుబడిలో బారీస్తాయిలోతగ్గిపోయి రైతులు అధికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తుందన్నారు. అందువల్ల ప్రభుత్వం రైతుసోదరులకు ఒక సదవకాశం కల్పిస్తుందన్నారు. వరి వేసిన ప్రతిరైతూ తప్పని సరిగా పంటల భీమా చేయించుకోవాలన్నారు. పంట భీమాయే రైతులను ఆదుకుంటుందన్నారు.వరి పంటలు వేసినరైతులు సచివాలయానికి, లేదా దగ్గరలోని మీసేవా కేంద్రమునకు వెళ్లి మీ పట్టాదార్ పాసుపుస్తకంలో ఏసర్వేనంబరులో ఎంత విస్తీర్ణం పొలంలో వరి నాటినారో నమోదు చేసుకోవాలన్నారు. పట్టాదార్ పాస్‌పుస్తకంతోపాటు, ఆదార్, బ్యాంకు పాసుబుక్ అన్నియూ జెరాక్స్‌లు సెట్ ఆయా ఇచ్చి పంటల భీమా నమోదు చేయించుకోవాలన్నారు.దీనితో నమోదుచేసుకున్న కేంద్రమునుండి మీకు ఒక పంట దృవీకరణ పత్రం అందజేయబడుతుందన్నారు.ఇది మీవద్ద ఉంచుకుంటే మీపంట దిగుబడిని పట్టి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటుందని ఇందులో ఆగ్రామంలోని రైతులు నష్టపోయినవారిని విచారించి ప్రభుత్వం అన్నివిదాలా ఆదుకుంటుందని మండల వ్యవసాయాదికారి తెలిపారు.

## బేటీ బచావో బేటీ బడావో పోస్టర్ని ఆవిష్కరించిన సిడిపిఓ



**కలిగిరి (కొండాపురం) జనవరి 8, ప్రభాతవార్త ;** మహిళలపై జరుగుతున్న అరాచకాలను నిరిం పజేసే సాదనమే బేటీ బచావో బేటీ బడావో కార్యక్రమమని ఐసిడియస్ సిడిపి ఓ పద్మజా కుమారి తెలిపారు. బుధ వారం కొండాపురం మండల ఆదర్శపాఠశాలలో బాల్యవివాహాలు,వాటివల్ల వచ్చే అనర్దాలపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సు కార్యక్రమంలో బేటీ బచావో, బేటీ బడావో పోస్టర్‌ని మండల అధికారుల సమక్షంలో సిడిపిఓవిడుదల చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ మట్లాడుతూ బాల్యవివాహాలు ఇప్పటికీ అక్కడక్కడా జరుగుతున్నాయన్నారు. దీనివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయన్నారు. అందుచేతనే వెంటనే బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. దీనికోసం పోలీస్‌తో సహా అన్నిశాఖల అధికారులు సహకరాంచాలన్నారు.బాల్యవివాహాలు చట్టవిరుద్దమనే విషయం ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.యంపిడిఓ ఆదినారాయణ మాట్లాడుతూ విధ్యార్దుల్లో గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌విధ్యార్దులు అవగాహన కలిగిఉండాలన్నారు. ఇది పాటశాలల్లో ఉపాధ్యాయునిలు విధ్యార్దినిలు తెలియపరచాలన్నారు.5నుండి 15సంవత్సరాలలోపి కిషోర్ బాలికలకు ఉపాధ్యాయునిలు, అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మహిళల్లో వచ్చే బలహీనతలపై అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ద తీసుకొని ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం వారికి సరైన సమయంలో అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యంఇఓ ఆనందరావు,డాక్టర్ నజురుద్దీన్,ఐసిడియస్ సూఫర్ వైజర్లు శ్రీదేవి, షకీలా, ఎపియం కాంతారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జీజీహెచ్‌లో అరుదైన ఆపరేషన్లు



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (పెద్దాసుపత్రి)లో ఇద్దరి రోగులకు సూపర్ స్పెషాలి టీకి సంబంధించి ఖరీదైన ఆపరేషన్లు చేసి ప్రాణా లు కాపాడిన అరుదైన సంఘటన పెద్దాసుపత్రిలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివ రాలను బుధవారం ఆసుపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో రోగులతో కలిసి యురాలజి డాక్టర్ జయరాజ్, డాక్టర్ సాయికృష్ణలు వివరించారు. రాపూరు మండలం గోనుపల్లి గ్రామానికి చెందిన యేలూరు అనే ఒంటరి మహిళకు కిడ్నీలు పాడై డయాలసిస్ కొంత కాలం నుంచి డయాలసిస్ చేయించుకుంటోందన్నారు. ఈ క్రమంలో బయట ఆసుపత్రిలో డయాలసిస్ కోసం చేతికి ఫిస్టులా ఆపరేషన్ చేయించుకుని సూదిని(క్యానులా)ఏట్ చేయించుకుందన్నారు. అయితే ఆ క్యానులా అమర్చిన రక్తనాళం బెలూన్‌లాగా ఉబ్బిపోయి లోపల బర్స్ట్(పగిలిపోయి) రక్తం అంతర్గతంగా కారి గడ్డకట్టి మోచేతి వరకు చేయి వాచి పోయిందన్నారు. అది ఇన్ఫెక్షన్‌కు దారి తీసిందన్నారు. ఈ స్థితిలో 10 రోజుల క్రితం పెద్దాసుపత్రికి వచ్చిందన్నారు. తాము అన్ని పరీక్షలు చేయగా ఆమెకి కిడ్నీ జబ్బుతో పాటు గుండె జబ్బు ఉందన్నారు. గుండె కేవలం 30 శాతం మాత్రమే పని చేస్తుందన్నారు. హైరిస్క్ కేసు అయినందువలన బయట పలు ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తిరిగిన ఆమెను చేర్చుకోలేదన్నారు. పైగా మోచేతి వరకు చేతిని తీయాల్సిన పరిస్థితి రావచ్చని బయట ఆసుపత్రిలో చెప్పారన్నారు. అయినా తాము రిస్క్ తీసుకుని అనస్థీషియా హెచ్ఓడీ డాక్టర్ శ్రీనివాసరావు సహకారంతో ఆమెకు ఎన్యూరిజమ్ లైనెజిన్ రిపేర్ అనే శస్త్రచికిత్సను విజయవంతంగా చేశామన్నారు. ఈ ఆపరేషన్‌కు బయట చేయాల్సి వస్తే కనీసం రూ.లక్షకు పైగా ఖర్చు అవుతుందన్నారు. అలాంటిది ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పెద్దాసుపత్రిలో సర్జరీ చేసి రోగి ప్రాణాలు కాపాడామన్నారు. అలాగే నెల్లూరు బాలాజీ నగర్‌కి చెందిన ఉదయగిరి పెంచలయ్య రాములమ్మ అనే నిరుపేద దయతుల కుమారుడు 12 ఏళ్ల అరవింద్కి మూత్రం పోసుకునే మార్గం పూర్తిగా మూసుకుపోయిందన్నారు. బయట ప్రైవేటు ఆసుపత్రిలో పైపు వేసి తాత్కాలికంగా మూత్రం బయటకు పంపినా మళ్లీ పూర్తిగా మూసుకుపోయిందన్నారు. దీంతో మూత్రం సంచి నిండి మూత్రం కిడ్నీ వైపుకి వెళ్లిందన్నారు. ఆలస్యం చేస్తే కిడ్నీలు ఫెయిలై ప్రాణాపాయం సంభవించేదన్నారు. ఇలాంటి స్థితిలో వారం క్రితం పెద్దాసుపత్రికి ఆ బిడ్డ అరవింద్ ని తల్లిదండ్రులు తీసుకునివచ్చారన్నారు. తాము అన్ని పరీక్షలు చేసి నోటీలో మ్యుకస్ మెంబ్రేన్‌ను తీసి మూత్రం పోయేదారిలో అతికించి యురిత్రోప్లాస్టి అనే ఆపరేషన్‌ను విజయవంతం చేసి బిడ్డను కాపాడమన్నారు. ఈ ఆపరేషన్‌ను ప్రైవేటు ఆసుపత్రిలో చేయాలంటే రూ.90వేలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. పెద్దాసుపత్రిలో ఉచితంగా చేసి ప్రస్తుతం డిశ్చార్జి చేస్తున్నామన్నారు. పెద్దాసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఇక్కడ యురాలజీలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అసోయేట్ ప్రొఫెసర్ డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణపై రైతులకు అవగాహన : ఏవో శ్రీలక్ష్మి

**కొడవలూరు (విడవలూరు), జనవరి 8, ప్రభాతవార్త :** మండలం యల్లయపాలెం గ్రామంలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ఎలుకలపై అవగాహన ఉండాలి. తద్వారా పంట బాగుంటుందని ఆమె తెలియజేశారు. వరి పంటపై ఎలాంటి సమస్యలు ఉన్నా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి తగ్గిన పరిష్కారం పొందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పి వెంకటరావు, వి ఏ ఏ జి ఉమామహేశ్వరి, సొసైటీ సీఈఓ వంశీకృష్ణ, టిడిపి నాయకులు వంశీధర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే రాక



**కొడవలూరు, (విడవలూరు), జనవరి 8, ప్రభాతవార్త :** పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రావడం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారావు ఒక ప్రకటన తెలిపారు. ముందుగా మండల పర్యటన జరుగుతుంది. అదేవిధంగా షాది మంజల్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, హాస్పిటల్,సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలం ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

## మండల అధ్యక్షుడు శ్రీనివాసులను కలిసిన ఎమ్మెల్యే



**విడవలూరు, జనవరి 8, ప్రభాతవార్త :** టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, వంశీకృష్ణ రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యం

**మర్రిపాడు, జనవరి8,ప్రభాతవార్త:** తెలుగు భాష ఎక్కువగా మాట్లాడేరాష్ట్రంలో తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయమని మర్రిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పావులూరి వెంకట్రామయ్య హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర భాష, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడంతో పాటు పాలనలో పారదర్శకతను ప్రోత్సహించడం కోసం టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు ఇకపై ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న నిర్ణయం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఇకపై కూటమి సర్కార్ నిర్ణయంపై ఆయన స్పందించారు. తెలుగు భాష ఎక్కువగా మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయమన్నారు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఎపిలో తెలుగు భాషా సమగ్రతకు ఈ ఉత్తర్వులు దోహదపడతాయన్నారు.మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన జరగాలన్న నిర్ణయం కూడా కూటమి ప్రభుత్వంలో అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించాలి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో విద్యనభ్యసించే చిన్నారులకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ పీడీ సీహెచ్ సుశీలాదేవి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులతో బుధవారం ఉదయం పాలు , గుడ్లు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల 10వ తేదిలోగా చిన్నారులకు సంబంధించిన ఎత్తు, బరువు తూచి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, నాగమ్మ, సుమతిలతో పాటు సూపర్‌వైజర్ శకుంతల ఉన్నారు.

## పాటూరు ఉన్నత పాఠశాలలో శుభదిన్ కా భోజన్



**పాటూరు (కోవూరు) జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రముఖ వస్త్ర వ్యాపారస్తులు పెండెం వెంకటశేషయ్య, రాజేశ్వరిలు పల్లా భరత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని చిన్నారులకు మంచి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ శుభదిన్ కా భోజన్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లోని పెద్దలు, నాయకులు వస్త్ర వ్యాపారస్తులు ఎవరైనా వారి ఇంట్లో శుభకార్యాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయాల్లో వారి మనస్సుకు నచ్చింది ఏర్పాటు చేసే అవకాశం ప్రభుత్వాలు కల్పించడం జరిగిందన్నారు. మంచి మనస్సుతో పెండెం వెంకటశేషయ్య దంపతులు ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ ఝుల్ఫికర్ ఆలీ అహ్మద్, కాలేబు, జనార్థన్‌రెడ్డి, చంద్రమోహన్, వెంకటరమణ, ఫిజికల్ డైరెక్టర్ బి. వెంకటరమణయ్య, తదితరులు ఉన్నారు.

## ఎరువుల యాజమాన్యం తప్పనిసరి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు ఎరువుల యాజమాన్యం పద్దతులు తప్పక పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న బీపీటీ 5204 రకంలో అగ్గి తెగులు సోకదని, ఈ వరి పైరు సాగు ఏసిన రైతులు ట్రైసైక్లోజల్ మందు వాడనవసరం లేదన్నారు. అగ్గి తెగులు ప్రధానంగా రాత్రి ఉష్ణోగ్రతలో 20 సెంట్రీగ్రేడ్‌ల లోపల గాలిలో తేమ ఉన్నప్పుడే వస్తుందని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు. అదేవిధంగా యూరియా ఎక్కువ వేసి పొటాష్ తక్కువ వాడిన పొలాల్లో అగ్గి తెగులుతో పాటు వివిధ రకాల తెగుళ్ల సోకే అవకాశం ఉందన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి మాట్లాడుతూ రసాయనిక మందులను రైతులు తమ ఇష్టానుసారంగా పిచికారి చేయడం వలన మిత్ర పురుగులు కూడా నశించే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు సిఫార్సు చేసిన మోతాదులోనే వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## మాజీ సియంని కలిసిన పాలూరి



**కలిగిరి,జనవరి 8, ప్రభాతవార్త;** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో కలిగిరి జడ్పీటీసీ సభ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి కలుసు కున్నారు.వైసిపి కేంద్ర కార్యాలయం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నెల్లూరు జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిదులతో మాజీ ముఖ్యమంత్రి బుదవారం బేటీ అయినారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాలలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ఒంటెద్దుపోకడలను మాజీ సియందృష్టికి స్థానిక నేతలు తీసుకు వచ్చారు. అందులో బాగంగానే కలిగిరి మండలానికి చెందిన జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటంరవీంద్రారెడ్డి జగన్మోహన్‌రెడ్డిని కలసి ఇక్కడి సమస్యలను వివరించారు. ఈసందర్భంగా పాలూరి మాట్లాడుతూ తాము ఉదయగిరి వైయస్సార్‌పార్టీ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సియంని కలవడం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం జరిగిందన్నారు. ఒకరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సామాన్యులతోసైతం మామూలువ్యక్తిగా కలిసి పోయి మాట్లాడడం ఒక్క జగన్మోహన్‌రెడ్డికే సాద్యపడిందన్నారు.నెల్లూరు జిల్లానుండి వచ్చిన నేతలతో పేరుపేరునా పలకరించి వారుపడుతున్న ఇబ్బందులను, పార్టీపరంగా చేపట్టాల్సిన అంశాలను వివరించడం తమకెంతో ఆనందాన్నికలిగించడంతోపాటు కొత్త ఉత్సాహంతో తిరిగిరావడం జరిగిందన్నారు. పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకుపోయేందుకు జగన్ సరైన సలహాలు, సూచనలు అందజేశారన్నారు.

## టూ వీలర్స్ మెకానిక్స్ కు అండగా ఉంటా



**కందుకూరు, జనవరి 8, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని ఇస్లాంపేట, షాదీఖానా నందు కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని తెలిపారు. బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్టుమెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేసన్ సభ్యులకు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు పట్టణంలో పేదలందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూవర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ తనిఖీ

**ఉదయగిరి, జనవరి 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి, కృష్ణంపల్లి పాఠశాలల నందు అమలు అవుతున్న ఎస్ఎస్‌సీ 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు తీరు ను ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఇందులో భాగంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం, సబ్జెక్టుల్లో సబ్జెక్ట్‌గా రివ్యూ చేస్తూ, సిలబస్, వెనుకబడిన విద్యార్థులకు ఇస్తున్న అదనపు కృత్యాలను పరిశీలించారు. స్లిప్ మోడల్ పేపర్స్‌ను ప్రాక్టీస్ చేయించాలని స్టాఫ్‌కు సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద మంచి పౌష్టికాహారం అందించి ఉదయాన్నే నాలుగున్నర గంటలకు నిద్ర లేపి ధాన్యంతో పాటు విద్యను అభ్యసించేలా ట్రైనింగ్ ఇవ్వాలని పాఠశాల స్టాఫ్‌కు, పేరెంట్స్‌ను కోరారు. అదే విధంగా విద్యార్థులకు మంచి హ్యాండ్ రైటింగ్ మెరుగుపరచాలని స్టాఫ్‌ని కోరారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు, స్టాఫ్‌కు ఎంతో ప్రేరణను, ఉత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఏ.మాలకొండయ్య, శివరామిరెడ్డి స్టాఫ్ పాల్గొన్నారు.

## చాగల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది

**ఉలవపాడు, జనవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని చాగల్లు గ్రామంలో పొలం పిలుస్తోంది బుధవారం జరిగింది. జిల్లా కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.శేషగిరి పాల్గొన్నారు. వరి పంటను పరిశీలించి పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. ప్రతి రైతు పంటను ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగనన్నతో వైకాపా నేతలు భేటి



**దుత్తలూరు, జనవరి 8, ప్రభాతవార్త :** వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో దుత్తలూరు మండల వైకాపా నేతలు తాడేపల్లి గూడెంలో జరిగిన సమీక్షా సమావేశం సందర్భంగా భేటి అయ్యారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వ య కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో దుత్తలూరు వైకాపా మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ, సీనియర్ నాయకులు లెక్కల పెద్ద మాలకొండారెడ్డి, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ఎ. వెంకటేశ్వర్లురెడ్డి, నాయకుడు గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతిరెడ్డి సోదరులను జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దుత్తలూరు మండల కేంద్రంలో 6 సంవత్సరాల క్రితం దొంతిరెడ్డి సోదరులు సొంత నిధులతో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలరాతి రాజన్న దేవాలయం ను నిర్మించారని తెలుసుకొని ఆగుడి ఫోటో ఆల్బమ్‌ను స్వయంగా పరిశీలించిన జగనన్నతాను జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆ గుడిని ప్రారంభిస్తానని జగనన్న దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొంతిరెడ్డి జయసింహారెడ్డి లకు తెలిపారు. వైసిపికి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అధినేత తెలిపినట్లు మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేని సత్కరించిన కనమర్లపూడి



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కావలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కనమర్లపూడి వెంకటనారాయణను నియమించడంతో కృతజ్ఞతా భావంతో వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలువాతో సత్కరించి పూలబొకే అందచేశారు. బుధవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే నివాసానికి వైసిపినేతలతో కనమర్లపూడి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కనమర్లపూడి మాట్లాడారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా, మీకు విధేయుడుగా ఉంటూ వైసిపిపార్టీ అభ్యున్నతికి, కార్యకర్తల అభివృద్ధికి పాటుపడతానని కనమర్లపూడి హామీ ఇచ్చారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ మున్సిపల్‌కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్, వైసి పినేతలు జంపాని రాఘవులు, చెన్ను ప్రసాదరెడ్డి, నాగేశ్వరమ్మ, వైసిపినేతలు పాల్గొన్నారు.

## డిపిఓకు శుభాకాంక్షలు తెలిపిన ఏ పి ఎన్ జి జి ఓస్ సభ్యులు



**నెల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త – కలెక్టరేట్** ఏ పి ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నే పల్లి పెంచలరావు ఆధ్వర్యములో జిల్లా పంచాయతీ అధికారి మన్నే పల్లి పెంచలరావు ఆధ్వర్యములో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డిని కలిసి నూతనసంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్య క్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, వింజమూరు అధ్యక్షులు వి.మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు సంబంధించిన అన్ని మొదటి స్థానంలో ఉండాలి



**ఉదయగిరి, జనవరి 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి విద్యా వనరుల కేంద్రంలో బుధవారం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి.వెంకట సుబ్బయ్య మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఉదయగిరి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి దళిత వాడ, భవిత సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష డి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ భవిత సెంటర్‌లోనే పిల్లల మానసిక, శారీరక వికాసాలు బాగున్నాయని ఐఈఆర్టీలు సుభాష్ చంద్రబోస్, నందితను అభినందించారు. ఉదయగిరి దళిత వాడ పాఠశాలలోని స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులను పరిశీలిస్తూ పాఠశాలలోని హ్యాండ్ వాష్ పాయింట్స్, పరిసరాలు చాలా పరిశుభ్రంగా ఉన్నాయని, ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్‌ని ఉపాధ్యాయులు రామకృష్ణని అభినందించారు. తదుపరి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంను పరిశీలిస్తూ విద్యాశాఖకు సంబంధించిన అన్ని విషయాలలో ఉదయగిరి మండలం మొదటి స్థానంలో ఉండాలని సీఆర్ఎంటీ లకు, ఎంఐఎస్, డీటీఈఓ, మండల విద్యాశాఖాధికారి 2 తోట శ్రీనివాసులుకి తెలియజేశారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది, సీఆర్ఎంటీలు, ఉదయగిరి దళిత వాడ పాఠశాల సిబ్బంది, ఏపీసీడీ వెంకట సుబ్బయ్యని ఘనంగా సన్మానించారు.

## మాజీ సిఎం జగన్‌ని కలిసిన కలువాయి నేతలు



**కలువాయి జనవరి 8 ప్రభాతవార్త** మాజీ ముఖ్య మంత్రి వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం కలు వాయి మండలం వైసిపి నా యకులు తాడేపల్లి లోని వైసిపి కార్యాలయంలో కలి శారు. జగన్ మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గం నాయకులు నేదురుమల్లి రామ్‌కుమా ర్‌రెడ్డి, ఆధ్వర్యంలో జడ్‌పిటిసి సభ్యులు బులగా కుల అనీల్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెం కటకృష్ణారెడ్డి, మండలా ధ్యక్షురాలు ఆర్. లక్ష్మీదేవితో పాటు పలువురు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మాట్లాడారు.

## జిల్లా వైసీపీ సమావేశంలో ప్రసన్న



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ నేతల సమావేశం బుధవారం వైసీపీ అధి నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడేప ల్లిలో వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ కా ర్యక్రమానికి మాజీ మంత్రి, రాష్ట్ర వైసీపీ అధికార ప్రతి నిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, నియోజకవర్గానికి సంబంధించి ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెంకటరెడ్డిపల్లిలో రంగవల్లుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన మాదాసు నళినమ్మ



**కలువాయి జనవరి 8 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని వెంకటరెడ్డిపల్లిలో బుధవారం రంగవల్లుల పోటీలను సంక్రాంతి సంబరాలను మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధుల నందు మహిళలు పెద్దఎత్తున రంగవల్లులు తీర్చిదిద్దారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నళినమ్మ చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. అదే విధంగా కార్యక్రమంలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహ బహుమతులు అందజేశారు. ప్రతి ఏడాది లాగానే కుల్లూరు పంచాయితీలో మూడు రోజులు పాటు ఈ వేడులకను నిర్వహించారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల సురేష్, అబ్దుల్ అజీజ్ లకు సన్మానం



**వరికుంటపాడు, జనవరి 8, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తల, అభిమానుల ఆత్మీయ సమావేశానికి వచ్చిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లను వరికుంటపాడు మండల పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూధన్‌రావు, జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మినారాయణ, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, యూనిట్ ఇన్‌చార్జి నాదెండ్ల రాజేంద్ర ల ఆధ్వర్యంలో మండలంలోని తెలుగుదేశం నేతలు , కార్యకర్తలు కలిసి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో నక్కలగండి రిజరా వ్యయర్ చైర్మన్ వేమూరి మధుసూధన్‌రావు, నేతలు తెల్లగొర్ల వెంకటయ్య, ఆరికొండ వెంకటరత్నం, మాధవ, వెంగళరావు, రవీంద్ర, బాలచంద్ర, పూర్ణచంద్రరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉండడం ప్రజల అదృష్టం : ఎమ్మెల్యే



**వింజమూరు, జనవరి8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఉండడం, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వ హించుకోవడం గొప్ప విషయమన్నారు. తామిద్దరికి కష్టం విలువ తెలుసని, ఉదయగిరి నియోజకవర్గంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నామన్నారు. నాయకులు, కార్య కర్తలు లేనిదే తాము గెలవలేమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు సాధారణమైనవి కాదని ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని నిర్వహించామన్నారు. అన్నింటిని ఎదుర్కొగలిగామంటే అది నాయకుల కష్టమేనన్నారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరికి, పోలింగ్ ఏజెంట్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉండడం తనకు ఎంతో మద్దతుగా ఉందన్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేసే వ్యక్తి అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నా మన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రజలను రాక్షస పాలననుండి కాపాడిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు పార్టీల నాయకులతో కలిసి ఎంపి వేమిరెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ ఏర్పాటు చేసిన వేమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి రాక్షస పాలననుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమి జతకట్టిందన్నారు. రాష్ట్ర రాజధాని లేని కాలం నుండి ప్రపంచ స్థాయి నగరాన్ని తీర్చిదిద్దేవరకు ఎదిగామన్నారు. ఎంపి వేమిరెడ్డి జిల్లాలో ఉండడం మన అదృష్టమ న్నారు. ఆయన సహకారంతో జిల్లాను అభివృద్ధి చేసేలా అందరం కృషి చేస్తున్నామన్నారు. ఫౌండేషన్ ద్వారా వందలాదిమంది విభిన్న ప్రతిభావంతులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్ళను అందించడం రాష్ట్రంలోనే తొలిసారి అన్నారు. ఎంపి చొవరతోనే బిపిసిఎల్ కంపెనీ జిల్లాకు వచ్చిందని దీని ద్వారా దాదాపు 20వేల మందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. మంచినాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్య బ్రతికి ప్రజల అవసరాలు తీరుతాయని స్పష్టం చేశారన్నారు. విపిఆర్ రాజకీయాల్లోకి రాకముందునుండే ప్రజా సేవలో ఉన్నారని, తన సొంత నిధులతో ఎన్నో ధార్మిక కార్యక్రమాలను చేశారన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం 140 ఎలక్ట్రికల్ ట్రైసికళ్ళను అందించడమే కాక వాటి మరమ్మత్తులకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేయడం ఆయనకే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి జిల్లాలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని గెలిపించిన నాయకులను వదిలేసిన వారు ఉన్నారే కానీ వారికి ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఘనత వేమిరెడ్డికే దక్కుతుందన్నారు. దేశ చరిత్రలో ఇది కొత్త సంస్కారమన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు రాజకీయ నాయకులు కాదని ప్రజా సేవకులని కొనియాడారు. రాష్ట్రంలో, దేశంలో ఎంతో మంది ధనవంతులున్నారని, ఉన్న ధనాన్ని ప్రజలకు పంచే గుణం ఉన్న వ్యక్తి వేమిరెడ్డేనన్నారు. నిస్వార్ధ సేవకు నిలువెత్తు రూమని వాటర్ ప్లాంట్ల ద్వారా ఉదయగిరి ప్రజల దాహార్తిని తీర్చిన వ్యక్తి వేమిరెడ్డేనన్నారు. జిల్లాలో ఎసి సుబ్బారెడ్డి, మాగుంట సుబ్బరామిరెడ్డిని కలగలిపితే ఎంపి వేమిరెడ్డి అన్నారు. జిల్లాలో 10కి 10సీట్లు టిడిపి కైవశం చేసుకున్నదంటే అందుకు కారణం వేమిరెడ్డేనన్నారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని , 30, 40ఏళ్ళనుండి తాను రాజకీయాల్లో ఉన్నానని తాము ఎక్కడా పొరపాట్లు లేకుండా పాలన కొనసాగించామని, ప్రస్తుత నేతలు కూడా అలా పాలనను అందించాలన్నారు. నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేలా వేమిరెడ్డి , కాకర్ల పనిచేస్తారన్నారు. వారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. భవిష్యత్తులోను నాయకుల అనుబంధం ఇలాగే కొనసాగాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ,వింజమూరు మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, నాయకులు బొబ్బూరి వెంగళరావ్, ఎల్‌సిరమణారెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు, కదిరి రంగారావ్ , టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, జడ్ పిటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, కలిగిరి ఎంపి మెట్టుకూరు శిరీష, ఎపి గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, టెలిఫోన్ అడ్వైజర్‌కమిటీ సభ్యులు తాడికొండ అనూష, గండిపాళెం ప్రాజెక్ట్ చైర్మెన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఓబులాపురం దేవ ప్రసన్న, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చేజర్ల భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, కప్పా ప్రభాకర్‌రాజు, సి.హెచ్.బయన్న, బిజ్జం కృష్ణారెడ్డి, ఓంకారం, మధుసూధన్‌రెడ్డి, మధుసూధన్‌రావ్, నాయబ్‌రసూల్, సత్యనారాయణ, దేగా మధు, లక్ష్మీనారాయణ, కోట మురళి, రమణయ్య, వెంకటస్వామి నాయకుడు, హరిగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, మల్లిఖార్జుననాయుడు, నాగేంద్ర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి :కమిషనర్ సూర్యతే



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్య తేజ సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక బివి నగర్ కేఎన్ఆర్ పాఠశాల రోడ్డు, లెప్రసీ హాస్పిటల్ రోడ్డు, 22/1 మదర్ తెరిసా సచివాలయం పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. స్థానిక బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేసి వంటశాలలోని భోజనాన్ని తిని చూసారు. విధుల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని హాస్టల్ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. స్థానిక రోడ్లపై ఉన్న గుంతలను ఇతర ప్యాచ్ వర్క్ లను వేగవంతంగా పూర్తి చేసి కల్వర్టుల ఎత్తును రోడ్డుకు సమాంతరంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. గతం నుంచి ఫ్లోర్ పాయింట్లుగా వాడు తున్న ప్రదేశాలను గుర్తించి నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో పెట్టాలని ఆదేశిం చారు. అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల మస్టర్ తనిఖీ చేసి కార్మికులకు ఆప్రాన్ లు అందించారు. విధుల నిర్వహణలో తప్పనిసరిగా వాటిని ధరించాలని కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హై మాక్స్ లైట్లు అమర్చాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బిట్రగుంట జనవరి 8 ప్రభాతవార్త:** మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి సందర్భంగా కావలి నియోజ కవర్గం శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి బుధ వారం ఆలయ ప్రధానఅర్చకులు ఈపూరు సత్యనా రాయణ ఆచార్యులు, ఈ ఓ రాధా కృష్ణ, ఆలయం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ఆహ్వానపత్రిక అందించి కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ కోరారు.

## బుచ్చి బైపాస్‌రోడ్డు ఆవశ్యకతను ఎమ్మెల్యే, ఎంపిలకు వివరించా : కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీ, హైవే టౌన్ మధ్యలోఉన్నందువల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ చాలా కీలకమని కూడా చెప్పడం జరిగిందని అన్నారు. వెంటనే స్పందించిన వారు తప్పకుండా బైపాస్ రోడ్డు అవసరమన్న విషయంపై చర్చించారని ఆయన తెలిపారు. మూడు నెలలో సర్వే కూడా పూర్తి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ వస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. బుచ్చిరెడ్డిపాళెం ఇంకా అభివృద్ధి చెందుతుందని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు. బుచ్చికి తప్పకుండా బైపాస్‌రోడ్డు వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా అల్లూరు పోలేరమ్మ జాతర



**అల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త:** అల్లూరు గ్రామ దేవత అయిన శ్రీ పోలేరమ్మ ఉత్సవాన్ని మంగళవారం అర్ధరాత్రి ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ పోలేరమ్మ అమ్మవారు విశేష పూలలంకరణ విద్యుత్ దీపాలంకరణ బాణాసంచా వేడుకలు మంగళ వాయి ద్యాలు గంగ పెట్టే వీర తాళ్ల కోలాటాలు బుట్ట బొమ్మలు నడుమ అమ్మవారు అల్లూరుపేట పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవారు ఉత్సవానికి వేల సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో అల్లూరు జనసంద్రంగా మారింది ముందుగా గ్రామదేవత శ్రీ పోలేరమ్మను దర్శించుకునేందుకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంట్‌సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వేమిరెడ్డి కోటారెడ్డి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలకు కావలిశాసన సభ్యులు దగుబాటి వెంకటకృష్ణారెడ్డి ఆలయ సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ అల్లూరు గ్రామదేవత మహిమగల శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వంపై అమ్మవారు ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని వేడుకున్నామన్నారు పలువురు అధికారులు రాజకీయ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు స్టేజ్ ప్రోగ్రాములు జబర్దస్త్ టీం చే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు ను ఆకట్టుకున్నాయి విద్యుత్ పోలీసు దేవాదాయ శాఖ అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## జిల్లా వ్యాప్తంగా పాఠశాలల స్థాయిలో అపస్మా టాలెంట్ సెర్చ్ పరీక్షలు



**నెల్లూరు, జనవరి8 ప్రభాతవార్త–విద్య** అపస్మా జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అపస్మా పాఠశాలల్లో మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలను పాఠశాలస్థాయిలో నిర్వహించారు. ఈ పరీక్షల్లో 10వ తరగతి చదువుతున్న సుమారు 5000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప స్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు గత ఎనిమిది సంవత్సరాలుగా జిల్లాలో ఈ ఎంఎంటిఎస్ పరీక్షలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఏడాదికూడా పదవ తరగతి విద్యార్థులకు నూతన పాఠ్యాంశాలపై ఆబ్జెక్టివ్ టైపులో టెక్స్ బుక్ బేస్‌గా పరీక్షలు నిర్వహింటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 146 పాఠశాలల నుండి 5వేల మంది విద్యార్థులు పాల్గొనగా అందరికి పాల్గొన్న సర్టిఫికేట్స్‌ను అదించటం జరిగిందన్నారు. ఇలా పరీక్షలు నిర్వహించటం వలన పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే ఈనెల 24న నియోజకవర్గస్థాయిలో పరీక్షలు ఉంటాయని, ఫిబ్రవరి 4న జిల్లాస్థాయి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలకరస్పాండెట్స్, విద్యార్థులు , అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్‌ఫేర్‌కు జిల్లా సైన్స్‌నమూనా ఎంపిక

### - విజేతలకు ఉన్నతాధికారుల అభినందన




**నెల్లూరు, జనవరి8 ప్రభాతవార్త–విద్య** 20 నుండి 25 వరకు పాండిచ్చేరిలో నిర్వహించనున్న సదరన్ ఇండియా సైన్స్ ఫేర్ లో పాల్గొనేందుకు జిల్లాలోని తోటపల్లి గూడూరు మండలం, కోడూరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థినిలు బి.కీర్తి, రాజశ్రీలు గైడ్ అధ్యాపకులు కామాక్షమ్మ ఆధ్వర్యంలో రూపొందించిన అప్లికేషన్ ఆఫ్ ట్రిగినామేటరి ఇన్ రియల్‌లైఫ్ ఎంపికైంది. 7, 8 తేదీల్లో విజయవాడలోని మురళీ రిసాట్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫేర్‌లో ఈ నమూనా విజేతగా నిలువటంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా సైన్స్ నమూనా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల నమూనా తయారుచేసిన బి.కీర్తి, రాజశ్రీ, లతోపాటూ గైడ్ కామాక్షమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయునికి జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు, జిల్లా సైన్స్ అధికారి కరుణాకర్‌రెడ్డిలు వారి అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా ఈ నమూనా విజేతగా నిలువాలని వారు కోరుకున్నారు.

## ఆక్యుపెన్సి పత్రం పరిశీలించాకే ఇతర అనుమతులు ఇవ్వండి

## కమిషనర్ సూర్యతేజ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పర్యవేక్షించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను పరిశీలించాకే ఇతర విభాగాలు అనుమతులు మంజూరు చేయాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. జిల్లా వైద్య శాఖ అధికారి, విద్యుత్, ఫైర్, నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ ఛాంబర్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులు, ప్రధానంగా ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పరిశీలించిన తర్వాత మాత్రమే ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాలు వారి అనుమతులను మంజూరు చేయాలని సూచించారు. ప్రధానంగా ఆసుపత్రులు, కళాశాలలు పార్కింగ్ కు స్థలాలను కేటాయించకుండా ఫైర్ సేఫ్టీ అంశాలను నిర్లక్ష్యం చేస్తూ నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వాణిజ్య భవనాలు, కళాశాలలు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రులు, వాణిజ్య భవనాలకు సంబంధించిన అవకాశం వున్న దగ్గర ట్రాన్స్ఫార్మర్లు రోడ్లపై ఉదడంకారణంగా ట్రాఫిక్ ,ప్రజా జీవనంకు అడ్డంకి లేకుండా వారి ప్రాంగణాల్లోనే ఉండేలా మార్పులు చేయాలని విద్యుత్ విభాగానికి కమిషనర్ సూచించారు. అలాగే నగరంలో అక్కడక్కడ ఉపయోగించని వీధి దీపాల స్తంభాలు రోడ్లపై ఉన్నాయి వాటిని అవసరమైన చోట వినియోగించాలని విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేసారు. నెల్లూరు నగరపాలక సంస్థ సూచించిన నిబంధనలను, నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ఆయా నిర్మాణాలను కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సుజాత, టౌన్ ప్లానింగ్ డిసిపి పద్మజ, ఎస్.ఈ రామ్మోహన్ రావు విద్యుత్ విభాగం ఈ.ఈ శ్రీధర్, ఫైర్ డిపార్ట్మెంట్ వేణుగోపాల్, అధికారులు ప్రకాష్, వేణు, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.